




# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 1 జూలై 2025


# కాలి బూడిదైన కార్మికులు....

# సిగాచి పరిశ్రమలో ఘటన







- → 12 మంది కార్మికులు మృతి
- → 20 మంది కార్మికులు ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు
- → మృతి చెందిన కార్మికులకు... రెండు లక్షల ప్రకటన చేసిన నరేంద్ర మోడీ
- → చికిత్స పొందుతున్న వారికి 50 వేల రూపాయలు ప్రకటన
- → ఉదయం 9:25 నిమిషాలకు పేలిన రియాక్టర్




మిగతా 4లో

## సంఘటన స్థలాన్ని పరిశీలించనున్న ముఖ్యమంత్రి


### - గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాదం పై ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు అక్కడున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్న సహాయక చర్యలపై ముఖ్యమంత్రి డీజీపీ, సీఎస్‌తో సమీక్ష నిర్వహించారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసాగించేందుకు, వాటిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం తరపున ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సీఎస్ రామకృష్ణారావు అధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ సీఎస్, లేబర్ డిపార్టుమెంట్ పీఎస్, హెల్త్ సెక్రెటరీ, ఫైర్‌సర్వీసెస్ అడిషనల్ డీజీరని ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సిఫారసు చేసే బాధ్యతలను ఈ కమిటీకి అప్పగించారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు, నేడు ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశమైలారం లో ప్రమాదం జరిగిన ఘటన స్థలానికి వెళుతారు.

## సూర్య కథనానికి స్పందన

### - పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి





సూర్య

24 Jun 2025 - Page 3

కొత్త ప్రైవేట్ స్కూలు చుట్టూ మురికి నీరు

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలోని నూతన పాఠశాల పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండడం గురించి వెలువడిన కథనానికి సంబంధించి గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘువీర్ గౌడ్. స్పందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పాఠశాల యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో నిలిచిన మురికి నీరు స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి దారి తీస్తుండటంతో ఈ చర్య తీసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున తక్షణమే సమస్యను పరిష్కరించాల్సిందిగా నోటీసులో పేర్కొన్నారు. అలాగే, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని గ్రామపంచాయతీ సూచించింది. సమస్యను నిర్లక్ష్యం చేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారుల హెచ్చరిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గ్రామస్థులు, తల్లిదండ్రులు స్పందించి పాఠశాల యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బిఆర్ఎస్వి జిల్లా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో "బిఆర్ఎస్వి బడిబాట" కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతరాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశానుసారం, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచనలతో, భారతరాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ పడాల సతీష్, కో ఆర్డినేటర్ రాజేందర్ నాయక్ ల పిలుపుతో ఈరోజు సదాశివపేట పట్టణంలో సంగారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు పెద్దగొల్ల శ్రీహరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్వీ శ్రేణులు "బిఆర్ఎస్వీ బడిబాట" కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సదాశివపేట పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల ద్వారా సమస్యలను తెలుసుకోని స్థానిక ఎంఈఓ కి రెఫరెండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ పాఠశాలలో ప్రహరిగోడ పడిపోయిందని, బాలికలకు శౌచాలాయాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని, గతంలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ "మనఊరు-మనబడి" కార్యక్రమం లో భాగంగా చేపట్టిన కొత్త భవనాల నిర్మాణం మిగతా పనులన్ని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని, తక్షణమే ఈ పనులన్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయడాన్ని ఎంఈఓ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినదని తెలిపినారు. అదేవిధంగా ఈ సమస్యలన్ని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తారని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్వీ అధ్యక్షులు రోషన్, మండల అధ్యక్షులు పాండు నాయక్, నాయకులు అక్షయ్, నాసర్, గణేష్, నవీన్, అక్బర్, శశి, ఫిరోజ్, భాను, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు బి ఆర్ ఎస్ మిత్ర బృందం




కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలో నూతనంగా పదవిలోకి వచ్చిన పోలీస్ అధికారులు సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ), సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)లను బి ఆర్ స్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారి సేవలు ప్రజల ప్రయోజనానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో పనిచేయాలని నాయకులు అధికారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎస్ నాయకులు పోలీస్ అధికారులకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ రామచందర్. మండల పార్టీ అధ్యక్షులు విట్టల్. జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి. రుక్మొద్దీన్. సీనియర్ నాయకులు ఎర్రోళ్ల రవి. మల్ల గౌడ్. షఫీ. ఇంద్రారెడ్డి. నర్సింలు. కిరణ్. నగేష్. వినోద్ నాయక్. ప్రేమానందం. అంజిరెడ్డి. సత్యానందం. నాగయ్య. శ్యామ్. మోహన్ సత్తయ్య గౌడ్.. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అధికారులతో సమన్వయంగా పని చేస్తామని వారు తెలిపారు.

## ఆత్మీయ అనురాగాలు పంచుకున్న పూర్వ విద్యార్థులు



చేగుంట,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొండాపూర్ గ్రామ శివారులో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆవరణలో ఆదివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వకుంట గ్రామానికి చెందిన 1990 – 1991 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు కలుసుకొని ఆత్మీయ అనురాగాలు పంచుకున్నారు.కార్యక్రమంలో ముందుగా విద్యా బుద్దులు నేర్పించిన ఉపాధ్యాయుల సేవలను నెమరు వేస్తూ వారిని పూలమాలతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.విద్యార్థుల చిన్ననాటి చిలిపి చేష్టలను ఉపాధ్యాయులు గుర్తు చేస్తూ సరదా సరదా గా గడిపారు.వివిధ రంగాలలో ఎదిగిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందిస్తూ కొనియాడారు.చిలిపి చేష్టలు బాల్యంలో సహజమని అన్నారు.విద్యార్థుల ఎదుగుదలనే ఉపాధ్యాయులకు సంతృప్తినిస్తుందన్నారు. ఏ ఉపాధ్యాయుడైన విద్యార్థుల ఎదుగుదలనే కోరుకుంటారని తెలిపారు.అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అంటూ భావోద్వేగ పూరితంగా వ్యక్తం చేశారు.జీవితంలో ఏ స్థాయికి చేరినా బాల్యం నాటి సంఘటనలే గుర్తుకొస్తున్నాయంటూ తెలిపారు. ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ జీవితాన్ని ఇచ్చిన జన్మ స్థలాన్ని మరచిపోరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రా రెడ్డి,భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, వెంకట్ రమణ,నారాయణ రెడ్డి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.





రామచంద్రపురం మేజర్ న్యూస్ : బోనాలు పండుగను పురస్కరించుకుని ఆలయ మరమ్మతుల నిమిత్తంగా రూ.75,000 విరాళాన్ని పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి ,మాజీ ప్రోటం చైర్మన్ శ్రీ భూపాల్ రెడ్డి కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు వారి సహకారాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి మరియు సాంప్రదాయ పండుగల నిర్వహణలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరంతరం తోడ్పాటుగా ఉండడాన్ని హర్షించదగిన విషయంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, బల్ల నర్సింగ్,కుమార్,అప్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ ఆలయ సన్నిధిలో ఏరులై పారుతున్న మద్యం అమ్మకాలు

- పేరుకే కిరాణా షాపులు... అమ్మేదంతా మద్యమే - అధికారులకు మామూళ్లు ఇస్తున్నం అంటున్న షాపు యజమానులు - అధిక రేట్లకు విక్రయించి భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న సదరు మద్యం వ్యాపారులు - అంతా బెల్టు షాపుల మయం - కట్టడి చేయాలని భక్తుల వేడుకోలు





కౌడిపల్లి మేజర్ న్యూస్: మెదక్ జిల్లాలో రెండవ అతి పెద్ద దేవాలయంగా పేరుగాంచిన కౌడిపల్లి మండలంలోనీ తునికి గ్రామంలోగల శ్రీ నల్ల పోచమ్మ ఆలయ సన్నిధిలో బెల్టు షాపులల్లో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతు మద్యం ఏరులై పారుతుంది. అధిక ధరలకు అమ్ముతూ భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తే అధికారులకు మామూళ్లు ఇస్తున్నం అంటున్న షాపు యజమానులు. బహిరంగ మద్యం విక్రయాన్ని సదరు వ్యాపారులు యధేచ్ఛగా కొనసాగించి డబ్బులు దండుకుంటున్నారు. మూడు పువ్వులు ఆరు కాయలుగా మద్యం విక్రయం కొనసాగుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారని, అమ్మవారి ఆలయానికి పది అడుగుల దూరంలో యధేచ్ఛగా బహిరంగంగా రెట్టింపు ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇదంతా జరుగతుంటే ఎక్సైజ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వచ్చే భక్తులు వాపోతున్నారు.

**పేరు కిరాణం.. చేస్తుందంతా మద్యం వ్యాపారం**

కాగా ఇందులో పేరుకే కిరాణ షాపు అమ్మేదంత మధ్యమెననీ, షాపు ఫ్రిడ్జ్ లల్లో అంతా మద్యం నిలువలు ఉండడం గమనార్హం. నల్ల పోచమ్మ ఆలయం ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యం కోసం వివిధ షాపులకు గాను ప్రతిఏటా వేలంపాట నిర్వహించి షాపులను వ్యాపారస్తులు దక్కించుకుంటారు. కిరాణం ఇతర వ్యాపారం అని వేలంపాటలో తీసుకొని యతేచ్చాగా మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇంత బహిరంగంగా మద్యం విక్రయిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదనీ పలువురు మండిపడుతున్నారు.

**పర్మిట్ రూములను తలపించేలా సిట్టింగ్ రూంలు**

కిరాణా షాప్ ల పైన వ్యాపారమని రూములు తీసుకుని వాటి వెనకాల సిట్టింగ్ రూములను తలపించేలా రూమ్ లో ఏర్పాటుచేసి మద్యాన్ని విక్రయిస్తున్నారు. బహిరంగంగా ఫ్రిడ్జ్ లల్లో డిస్ప్లే పెట్టి అమ్ముతున్న పట్టించుకున్న నాథుడే లేడు.

**కట్టడి చేయాలని భక్తుల వేడుకోలు**

ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం వద్ద ఇలా మద్యం విక్రయించి అధిక ధరలు దడుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. పైసా పైసా కూడా పెట్టుకుని పుణ్యక్షేత్రానికి వస్తే జేబులకు చిల్లు పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకొని అక్రమ మద్యం అమ్మకాలను అడుకట వేయాలని కోరుతున్నారు.

## జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న కృష్ణమూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు కృష్ణమూర్తి చారి



రామచంద్రపురం మేజర్ న్యూస్: భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్ఐ జి శ్రీ సీతారాముల వారి దేవాలయంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రభాకర్ చారి, నారాయణ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ ఆ జగన్నాధుని ఆశీస్సులు మన రాష్ట్రం మరియు దేశ ప్రజలందరికీ ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ జగన్నాథుడి దయ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

## మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో ఉద్యోగులు చేసిన సేవలు ఎంతగానో గుర్తింపునిస్తాయని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ 40 సంవత్సరాలపాటు తన సర్వీసులో వివిధ ప్రాంతాల్లో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు.. ఆయన చేసిన సేవలు నిరంతరం చిరస్థాయిగా నిలిచిపోతాయి అన్నారు.. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన విజయ్ కుమార్ దంపతులను డీఈవో.. ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు .. నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం. ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు బి శ్రీనివాస్.. మారుతి అశోక్ రెడ్డి



సంగమేశ్వర్ గోపి రవి ప్రసన్న. రామకృష్ణ గౌడ్.. రామచంద్ర చారి.. కె.వి రవీందర్ రాజేశ్వరరావు.. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


PROGRESSIVE RECOGNISED TEACHER'S UNION TS

# పీఆర్టీయూ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్ సస్పెండ్

### : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఘానికి వ్యతిరేకంగా పనిచేసినట్లు ఆరోపణ

సంగారెడ్డి మేజర్ న్యూస్ :పీఆర్టీయూ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఘానికి వ్యతిరేకంగా వ్యవహరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సంఘ క్రమశిక్షణకు భిన్నంగా, దాని ఆదేశాలను విస్మరించి స్వేచ్ఛా నిర్ణయాలతో వ్యవహరించినట్టు నేతలు అభిప్రాయపడ్డారు. చీఈ సస్పెన్షన్‌తోపాటు సంఘ శ్రేణులు భవిష్యత్‌లో ఇటువంటి ప్రవర్తనకు తావుండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పీఆర్టీయూ రాష్ట్ర నేతలు హెచ్చరించారు.

# పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.. పీట ఎస్సై ప్రవీణ్ రెడ్డి

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరు పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం లో ఆయన పాల్గొని మాట్లాడారు.. ఈ సందర్భంగా పౌర హక్కులకు భంగం కలిగించడం చట్టరీత్యా నేరం అన్నారు.. గ్రామాలలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్.. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



రామాయంపేట మేజర్ న్యూస్ : -ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలి!

**-ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి!**

**-ప్రభుత్వ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి!**

**-పాఠ్యపుస్తకాలలో మహనీయుల జీవిత చరిత్రను పొందుపరచాలి!**

**-డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ డిమాండ్!**

13/06/2025: నష్కల్ నిజాంపేట (మెదక్)

విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలను అందజేసి, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలని దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ డిమాండ్ చేశారు.

శుక్రవారం నిజాంపేట మండలంలోని నష్కల్ గ్రామంలో డిబీఎఫ్ ఆధ్వర్యంలో విద్యా హక్కుల పరిరక్షణకై ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించి,విద్య హక్కు చట్టాన్ని అనుసరించి ప్రైవేటు విద్యాసంస్థలలో కూడా పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠ్యపుస్తకాలలో మహనీయుల జీవిత చరిత్రను పొందపరచాలని ప్రభుత్వ కళాశాలలో కూడా చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యారంగ సమస్యల సాధన కోసం డిబిఎఫ్ ఆధ్వర్యంలో పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సత్యం రెడ్డి తో పాటు ఉపాధ్యాయ బృందము పిల్లలు పాల్గొన్నారు తదితరులు పాల్గోన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సిఎం సహాయ నిధి ఒక వరం లాంటిది



వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్ సిఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరం లాంటిది. అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు మండలంలోని పల్వట్ల గ్రామానికి చెందిన చెల్మెటి సుప్రీయ గారికి సీఎం సహాయనిది కింద మంజూరైన చెక్కను లబ్ధిదారునికి సిఎం సహాయనిధి చెక్కు మంజూరు కావడం జరిగింది ఈయొక్క చెక్కును సొమవారం నాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది అనేది బడుగు బలహీన వర్గాల వారికి, నిరుపేద కుటుంబీకులకు ఎంతోచేయుతనిస్తుందన్నారు. అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటుంది అన్నారు. ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా బలహీన పడిన మాకు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాస్ , పి జగన్మోహన్ రెడ్డి , యువజన కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కే రవీందర్ కళ్యాణ్, వాసిమ్ ,రాజు, అనిల్, శ్రీశైలం, దశరథ్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ లను ముందస్తు అరెస్టులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం ఉదయం వీఆర్ఏ వారసులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏల జేఏసీ పిలుపు మేరకు వీఆర్ఏ వారసుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయ ముట్టడికి వెళుతున్న తరుణంలో పోలీసులు అక్రమ అరెస్టులకు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నవీన్,తాడెంతిరుపతి,అనిల్, అజీజ్ మియా,ఉన్నారు.

# నందిగామలో పౌర హక్కుల దినోత్సవం




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సోమవారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్,లో ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్ష అంటరానితనం హొటల్ లో రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలన్నారు. ఎవరైనా కులం పేరుతో దూషించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని లేదా 100 డైల్ చేయాలన్నారు. ఆర్ ఐ ప్రీతి, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, కార్యదర్శి యాదవ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన సంగెపు కార్తీక్ 13 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, తిరుమలనాథ స్వామి ఆలయ చైర్మన్ అక్క పల్లి రాంరెడ్డి, ఆలయ డైరెక్టర్ బాజా రమేష్, కాకి రాజయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మన మల్లేష్, అక్కపల్లి అబ్బా రెడ్డి, రెడ్డి యాదగిరి,ఆకుల లక్ష్మినారాయణ,సంగేపు నారాయణ, పరుశరాములు,తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ టీయు మాజీ ప్రధాన కార్యదర్శి తొలగింపు

### సంఘానికి వ్యతిరేకంగా పనిచేసిన మదన్ గోపాల్

అందోల్ మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పి ఆర్ టి యు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి ఆర్ టి యు సంఘా నియమవళికి వ్యతిరేకంగా పనిచేసిన మాజీ ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్ ను తొలగించినట్లు జిల్లా పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల మానయ్య, ఏ. ప్రభు లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లాలో పి ఆర్ టి యు తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా పనిచేసినట్లు ఆధారాలు ఉన్నాయని వారు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పులుగం దామోదర్ రెడ్డి ల అధ్యక్షతన జరిగిన పిఆర్టియు రాష్ట్ర సంఘం సమావేశంలో 8 మంది సభ్యులతో క్రమశిక్షణ కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు ఆయనను తొలగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# కాలి బూడిదైన కార్మికులు....

# సిగాచి పరిశ్రమలో ఘటన







● ఫస్ షిఫ్ట్ మరియు జనరల్ షిఫ్ట్ తో కలుపుకొని 65 మంది కార్మికులు పరిశ్రమలో ఉన్నారు ● కొట్టుమిట్టులాడుతూ అందులోనే ఉండిపోయారు ● ఒక్కసారిగా బాంబు బ్లాస్టుల పేలడంతో ఉక్కిరి బిక్కిరి అయిన కార్మికులు ● మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది ● కొనసాగుతున్న సహాయక చర్యలు ● ఎయిర్ డ్రయ్యర్ ప్రెషర్ పేలుడు దాటికి పై కప్పు కూలి మృతి చెందిన కార్మికులు ● కాళ్లు చేతులు విరిగి విగతా జీవులుగా పడి ఉన్న కార్మికులు ● ఘటన స్థలంలో మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది Ndrf బృందాలు సహాయక చర్యలు చేపడుతున్న దృశ్యం ● ఇన్వెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీలు ● నిర్లక్ష్యపు తనిఖీలు ● గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలి ● యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే సిగాచి పరిశ్రమలో ప్రమాదం ● 100 మీటర్ల మేరకు గాలిలో ఎగిరిన మృతదేహాలు ● చెల్లా చెదురుగా మృతదేహాలు ● రెండు కిలోమీటర్ల వరకు పరిశ్రమల నుంచి రసాయనాల ఘాటైన వాసనలు ● ఎక్కడి వాళ్ళు అక్కడే అంటూ పోలీస్ బందోబస్తు ● స్తంభించిన ట్రాఫిక్... కార్మికులకు ఇక్కట్లు ● సంఘటన స్థలాని పరిశీలించిన మంత్రులు...ఎమ్మెల్యే... ఎమ్మెల్సీ... ఇతర నాయకులు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన హైజి.. డిజిపి... ఎస్పీ పరితోషు పంకజ్ కుమార్ , జిల్లా కలెక్టర్ ప్రవీణ్య

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాన్డేట్ నీలం మధు ముదిరాజ్

పటాన్ చేరు మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో గల సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం 9:25 నిమిషాలకు రియాక్టర్ పేలుడు, విధులు నిర్వహిస్తున్న కార్మికులు 70 మంది ఉన్నారు.. పశ్ షిప్టు మరియు జంర్డల్ షిఫ్ట్ తో కలిసి సుమారుగా 60 నుంచి 70 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.. ఒక్కసారిగా బాంబు బ్లాస్ట్ అయ్యే విధంగా రియాక్టర్ పేలడంతో మూడంతస్తుల భవనం కుప్ప కూలింది. భవనం కింద చిక్కుకున్న కార్మికులు కొట్టుమిట్టాలాడుతూ ప్రాణాలు వదిలారు.. రియాక్టర్ పేలుడుకు కాలి బూడిదైన కార్మికుల మృతదేహాలు, స్పాట్లోనే ఆరు మంది కార్మికులు




మృతి చెందారు. 30 మంది కార్మికులను ప్రభుత్వ -ప్రైవేటు ఆసుపత్రిలకు తరలించారు. ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,
డి ఐ జి ఇక్బాల్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, ఎస్పీ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ కార్మికులను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

**సంఘటన స్థలానికి చేరుకున్న మంత్రులు....**

ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మరియు వివేక్ వెంకటస్వామి సంఘటన స్థలానికి చేరుకొని సిగాచి పరిశ్రమ ప్రమాదంపై కార్మికులతో





మాట్లాడారు. మృతి చెందిన కార్మికులకు ప్రభుత్వంతో మాట్లాడి తగిన నష్టపరిహారం అందిస్తామని ఆయన తెలిపారు. గాయపడిన కార్మికులకు మెరుగైన చికిత్స అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

**ఘటన స్థలానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు...**

పరిశ్రమలో మృతి చెందిన కార్మికులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. గాయాలతో కొట్టుమిట్టు లాడుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**నరేంద్ర మోడీ.... మృతి చెందిన కుటుంబాలకు రెండు లక్షల నష్టపరిహారం ప్రకటన చేశారు.**

గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుల కుటుంబాలకు 50 వేల రూపాయల చొప్పున అందజేయాలని ఆయన ప్రకటించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణమే ప్రభుత్వం నుంచి అందే నష్టపరిహారం అందజేస్తామని ఆయన ప్రకటించారు. గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని ఆయ శాఖల అధికారులకు తెలియజేశారు.

**స్థానికుల వివరణ కోరగా...** సిగాచి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంగా కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ 24 గంటల పనులను వారితో చేయిస్తూ డబ్బులను దండుకుంటున్నారు.

ఎవరికి చెప్తారు చెప్పుకోండి -ఎవరికైనా చెబితే మిమ్మల్ని వీధుల్లో తొలగిస్తామని- పరిశ్రమ యాజమాన్యాలు కార్మికులపై ఒత్తిడిలు చేస్తున్నాయి, తప్పే పరిస్థితి లేదంటూ కార్మికులు 24 గంటల పాటు పరిశ్రమలోనే ఉండి అక్కడే తిని విధులు నిర్వహిస్తున్నారు.

ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు.... ఎప్పుడు పరిశ్రమలను విజిట్ చేయని పరిస్థితి ఏర్పడుతుంది.

తూతూ మంత్రంగా పరిశ్రమలకు వచ్చి విజిట్ చేసినమని నమ్మవలకి డబ్బులు దండుకుంటున్నారే తప్ప చేసేది ఏమీ లేదని స్థానికులు మొక్కున వేలేసుకుంటున్నారు.

ఏ ఒక్క అధికారి అయిన పరిశ్రమలను ఇప్పటివరకు సీజ్ చేయని పరిస్థితి నెలకొంది పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలో, ఆఫీసులకు తాళాలు- వారు కూర్చునే చైర్లు మాత్రం ఎంటీగా-దర్శనమిస్తున్నవి. ఎప్పుడు చూసినా ఆఫీసులకు రాణి అధికారులు, ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు -మండిపడుతున్నాయి.

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని

### ఖండించిన సంగారెడ్డి జర్నలిస్టులు

### : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై దుండగులు నిర్వహించిన దాడిని సంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి ఈ దాడిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే-ఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ, "పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. మీడియా అనేది ప్రజల గొంతు. ఆ గొంతును నొక్కేందుకు ప్రయత్నించటం సహించదగినది కాదు" అని వ్యాఖ్యానించారు. "మహా న్యూస్ తమ కవరేజీలో ఏదైనా ఇబ్బందికరమైన విషయం ప్రసారం చేసి ఉంటే, దానికి వ్యతిరేకంగా ప్రశాంతంగా నిరసన తెలపాల్సిన అవసరం ఉంది. రాళ్లతో, కర్రలతో దాడులకు దిగడం మన ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ముప్పుగా నిలుస్తుంది" అని అన్నారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఇలాంటి దాడులను వ్యతిరేకించాలని, ప్రభుత్వమే ఇలాంటి చర్యలపై గట్టిగా స్పందించాలని కోరారు. సంఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, రాష్ట్ర హౌసింగ్ సభ్యుడు అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్ధిఖ్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, నాయకులు శ్రీనివాస్, మల్లేశం, విల్సన్, ప్రభు, సంతోష్ తదితరులు. ఈ సంఘటనపై రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ఉపాధ్యక్షుడు పైసల్ సూచన మేరకు మరిన్ని ఉద్యమాలు చేపట్టనున్నట్లు కూడా వారు తెలిపారు.

# సిగాచి పరిశ్రమలో సహాయక చర్యలు పర్యవేక్షించిన మంత్రులు

✦ విషయం తెలిసిన వెంటనే అధికారులతో ఫోన్లో ఆదేశాలు జారీ చేసిన మంత్రి.
✦ వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న మంత్రులు.
✦ నాలుగు గంటల పాటు అక్కడే ఉండి సహాయక చర్యల పర్యవేక్షించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.
✦ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి.
✦ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలకు ఆదేశాలు. ✦ జిల్లాలో ఇలాంటి సంఘటన ప్రభావతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికార యంత్రాంగానికి మంత్రి ఆదేశం.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : భారీ పేలుడుతో అగ్ని ప్రమాదం సంబంధించిన పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీలో సోమవారం జరిగిన ప్రమాదం విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను వేగవంతం చేశారు. సుమారు నాలుగు గంటల పాటు అక్కడే ఉండి ప్రమాదంలో క్షతగాత్రులను కార్మికుల కు మెరుగైన వైద్య సేవల కోసం అంబులెన్స్లలో ప్రైవేట్ ఆస్పత్రులకు తరలింపు చేశారు మృతుల కుటుంబాలను ఓ దర్శి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని పరిశ్రమల శాఖ ఫైర్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స



అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. క్షతగాత్రుల కుటుంబాలకు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంద ని అధైర్య పడుద్దని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో క్షతగాత్రుల సహాయ చర్ల కోసం ప్రత్యేక కంట్రోల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ లో సిబ్బంది అందుబాటులో ఉంటారని క్షతగాత్రుల సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని చూడు మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ ను ఆదేశించారు.

జరిగిన ఘటన బాధాకరం, దురదృష్టకరం మంత్రి వివేక్ వెంకటస్వామి.

పటాన్ చెరు మండలం పాశం మైలారం పారిశ్రామిక ప్రాంతంలో3 అంతస్తుల భవనం కూలిపోయింది.ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.సుమారు 65 మంది ఘటన జరిగిన సమయంలో పనిలో ఉన్నారు.క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నాం..

వారికి పూర్తి చికిత్స ఉచితంగా అందించే బాధ్యత మా ప్రభుత్వానిది ఇప్పటివరకు 12 మంది చనిపోయినట్టుగా తెలుస్తోంది.ఇలాంటి పరిస్థితుల్లో అందరం బాధితులకు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిది.

**క్షతగాత్రులను పరామర్శించిన మంత్రులు.**

అనంతరం పాశమైలారం దుర్ఘటనలో గాయపడి ధృవ, ప్రణామ్ హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి లు పరామర్శించారు.బాధిత పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు మంత్రులకు వివరించారు.బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఇందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని డాక్టర్లకు మంత్రి సూచించారు. ట్రీట్మెంట్లో ఎటువంటి కాంప్రమైజ్ ఉండొద్దని ఆదేశించారు.బాధితుల ఆరోగ్యం కుదుటపడే వరకూ హాస్పిటల్స్లోనే ఉండి వారికి అవసరమైన వైద్య సహాయక సేవలు అందించాలని జిల్లా డీఎంహెచ్వోను, ఇతర మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లను మంత్రి ఆదేశించారు.చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులను హాస్పిటల్ వద్ద మంత్రులు పరామర్శించి, వారిని ఓదార్చారు.జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వారికి మంత్రి భరోసానిచ్చారు.చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు.ఈ దుర్ఘటనలో గాయపడిన, మృతి చెందిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సంఘటనలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్లలో పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను హరిస్తే.. సహించే ప్రసక్తే లేదు...

## : టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. జి .శ్రీనివాస శర్మ





రామాయంపేట మేజర్ న్యూస్ : పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా దాడులు చేస్తే ఊరుకునేది లేదని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి.శ్రీనివాస శర్మ అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం జర్నలిస్టు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మహా టీవీ ఛానల్ పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి చేసి, ద్వంసం చేయడానికి నిరసిస్తూ నిరసన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద దాడికి నిరసనగా ఆందోళన చేపట్టారు. మీడియా జోలికి వస్తే ఖబర్దార్ ఖబర్దార్.. టిఆర్ఎస్ గుండాలను అరెస్టు చేయాలంటూ పెద్దపెట్టిన నినాదాలు చేశారు.

అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన జర్నలిస్టులు తహశీల్దార్ రజనీకుమారికి వినతిపత్రం సమర్పించారు. మహా టీవీ ఛానల్ పై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకుల పై హత్య నేరం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. మహా టీవీ కార్యాలయంపై దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుచ్చేర్యాలకు పాల్పడితే ఊరుకునేది లేదని శ్రీనివాస శర్మ హెచ్చరించారు. జర్నలిస్టు జేఏసీ మండల అధ్యక్షులు బసన్నపల్లి మల్లేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు మద్దెల సత్యం మాట్లాడుతూ మీడియాపై దాడులు సహించరానివని పేర్కొన్నారు. మహా టీవీ కార్యాలయం దాడి చేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పటేరి రాము, జర్నలిస్టులు చంద్రపు అమరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షాలు పాతూరి రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కర్రె నరేందర్, రామారపు యాదగిరి, తుజాల శ్రీనివాస్ గౌడ్, రామచంద్రారెడ్డి, సార్గూ నర్సింలు, శ్రీరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ తో చేర్యాల లో తనిఖీలు

### - యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు



చేర్యాల మండల కేంద్రంలో ఎస్ఐ నిరేష్, మాట్లాడుతూ ముఖ్యంగా యువతి యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. ఆనందం ఎంజాయ్ గురించి గంజాయి తీసుకుని బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే శరీరం శారీరకంగా మానసికంగా కృంగిపోతుందని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలు ఏం చేస్తున్నారని గమనిస్తూ ఉండాలన్నారు. ఏదైనా పిల్లల ప్రవర్తనలో అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా చేర్యాల పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు శ్యాంసుందర్, శంకర్ చేర్యాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్ర తప్పని సరి

### : మండల వ్యవసాయ అధికారి అనితారెడ్డి



మునిపల్లి మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రను రైతులు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనితారెడ్డి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకాలైన పీఎం కిసాన్, ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డుల జారీకి ఈ నమోదు ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు అందాలంటే ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నంబర్లు సిద్ధంగా ఉంచుకొని గ్రామాలకు వచ్చే ఏఈ ఓ లతో చేయించుకోవాలని రైతులకు సూచించారు. అందుకు ఫార్మర్ రిజిస్టర్ను చేసుకుని కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

# జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### - సిగాచి ఫార్మా పరిశ్రమ అగ్ని ప్రమాద బాధితుల సహాయ చర్యల కు కంట్రోల్ రూమ్ ఏర్పాటు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...పటాన్ చెరు మండలం పాశ మైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు రక్షణ సహాయ చర్యలు అందించడం కోసం సంగారెడ్డి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. ప్రమాద బాధితుల వివరాలు తెలుసుకోవడానికి వారికి తక్షణ సహాయ చర్యల కోసం 08455 276155 నెంబర్ తో కూడిన కంట్రోల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్షణ సహాయ చర్యల కోసం, ప్రమాద బాధితుల వివరాల కోసం ఈ నెంబరు లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
## - చేర్యాలలో తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష

చేర్యాల : తెలంగాణ ఉద్యమ కారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద శాంతియుత దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులను ఏనాడు పట్టించుకోలేదని వాపోయారు. కేసీఆర్ నియంత అరాచక పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావడంలో తెలంగాణ ఉద్యమకారులు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది పోరాటం చేసి అక్రమ కేసులు జైలు నిర్బంధాలు సైతం లెక్క చేయకుండా పోరాడి ఉద్యమంలో తీవ్రంగా నష్టపోయి కేసుల పాలై పేదరికంలో మగ్గుతున్న ఉద్యమ కారులను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టిన విదంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 10లక్షల రూపాయలు, నెలకు 25వేల పింఛన్ అమలు చేయాలని, ప్రతీ ఉద్యమ కారునికి ఉచిత వైద్యం, బస్ పాస్, గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. దీక్షలను విశ్రాంత ఉపాధ్యాయులు, పరిరక్షణ కమిటీ కన్వీనర్ పందిళ్ళ నర్సయ్య నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తొలి, మలిదశ ఉ



ద్యమకారులు అంబటి నర్సయ్య గౌడ్, ఆడెపు వెంకయ్య, అంబటి అంజయ్య గౌడ్, అందె అశోక్, బండోజు భాస్కర్, ఎండీ. జహురద్దీన్, పుర్మ సంజీవరెడ్డి, మంగోలు చంటి, మంచాల కొండయ్య, తదితరులు కూర్చున్నారు. వీరికి సంఘీభావం తెలిపిన వారిలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, ముస్త్యాల బాల నరసయ్య, మాజీ ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, అందే బీరయ్య, అంకుగారి శశిధర్ రెడ్డి, అంకుగారి శ్రీధర్ రెడ్డి, ఈరి భూమయ్య, నంగి కనకయ్య, గణపురం యాదయ్య, పోతుగంటి ప్రసాద్, సనాది భాస్కర్, ఆలేటి యాదగిరి, కర్రె నర్సింహులు, అల్లం శ్రీనివాస్, కొట్టే చంద్రమౌళి, గద్దల మహేందర్, బుట్టి సత్యనారాయణ, పొన్నబోయిన మమత, వానరాసి నరసింహులు తదితరులు మద్దతు తెలిపారు.

# వర్షాకాలంలో అంటువ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు
## తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయం యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన, మరియు పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడం కొరకు పట్టణంలో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ప్రజలకు మెరూగైన సౌకర్యాలను కల్పించే మంచి ఉద్దేశంతో, ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో, జూన్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, మంగళవారం తూప్రాన్ పరిధిలోని 8వ వార్డు వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన కల్పించారు,వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు కాలనీ వాసులకు వివరించారు, ప్లాస్టిక్ వాడకాన్నినిషేదించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్దాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. వీది కుక్కల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు, మరియు ముఖ్య కూడలిలో బ్లీచింగ్ పౌడర్ 8వ వార్డు వార్డులో ఆంటీ లార్వ మస్కిటో స్ప్రే చేపట్టారు, వెంకటాపూర్ 10వ వార్డులోవాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించారు వాటర్ ట్యాంక్ లను శుభ్రపరచారు, పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే, మరియు ఆన్లైన్ చేయడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ వెరిఫికేషన్, మరియు12వ వార్డులో ఎల్ ఈ సి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కొరకు వాల్ పెయింటింగ్ వేయడం మరియు మున్సిపల్ కార్యాలయంలో మెప్మా వారి ఆద్వర్యంలో ఫుడ్ మేళ నిర్వహించడం ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మెప్మా. వారి ఆధ్వర్యంలో ఫుడ్ వేళ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, తదితరులు పాల్గొన్నారు.

# లద్నూర్ పాఠశాల హెడ్మాస్టర్ రవీందర్ సేవలు ఎనలేనివి



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని లద్నూర్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పోకల రవీందర్ సేవలు పాఠశాలకు ఎనలేనివని మండల విద్యాశాఖ అధికారి గడపురం వరదరాజు అన్నారు. సోమవారం పాఠశాలలో హెడ్మాస్టర్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాఠశాలకు హెడ్మాస్టర్ రవీందర్ చేసిన సేవలు వినలేనివని అన్నారు. నిరుపేద విద్యార్థుల కోసం విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసేవారని కొనియాడారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన రవీందర్ దంపతులకు విద్యాధికారి వరదరాజు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు శాలువా కప్పే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దూల్మిట్ట మండల విద్యాశాఖ అధికారి మీనాంజనేయులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు గుజ్జుక సమ్మయ్య, రాపాక బుచ్చిరెడ్డి, హై స్కూల్ హెడ్మాస్టర్ ఆరే లక్ష్మీనరసయ్య, ఏఎంసీ చైర్మన్ శారద వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



మునిపల్లి మేజర్ న్యూస్: మండలంలోని చిన్నచెల్మేడ గ్రామానికి చెందిన అమిరోదీన్ అనే వ్యక్తి గత రెండు నెలల క్రితం కరెంటు షాక్ తో మృతి చెందిన విషయం తెలిసింది. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిషమ్మ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన త్రిషమ్మ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రిషమ్మ ఆదేశాల మేరకు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పెద్ద గోపులారం మాజీ ఎంపిటిసి పాండు లు సోమవారం నాడు బాధిత కుటుంబాల సభ్యులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహ, దామోదర రాజనర్సింహ కుమార్తె కృష్ణమ్మకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రుద్ర కృష్ణ, పరమేశ్వర్ , బాలకృష్ణయ్య, సంగన్న, నరసింహులు, శ్రీధర్, గడ్డమీద రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ
## : మంజూరు పత్రాల పంపిణీ



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలం, తేర్పోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మంజూరు అయిన లబ్ధిదారులకు భూమిపూజ కార్యక్రమం శుభారంభంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు ముఖ్య అతిథిగా హాజరై మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య యాదవ్ పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం నిబంధనలు, సాంకేతిక సూచనలు తెలియజేశారు. గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొందరు లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ... “ఇన్ని సంవత్సరాలుగా ఇల్లు కోసం ఎదురుచూస్తున్నాం. ఇప్పుడు ప్రభుత్వం మాకు అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి. సతీష్. ఎంపిటిసి నరసింహారెడ్డి. ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు. ఆంజనేయులు. పద్మారావు. లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోరు మోటర్ ను వేయించిన కాంగ్రెస్ నాయకులు



మునిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిన్నచల్మేడ గ్రామంలో గల కుమ్మరి గడ్డకు మంజూరైన బోరు మోటర్ ను సోమవారం నాడు కాంగ్రెస్ నాయకులతో కలిసి రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పెద్దగోపులారం మాజీ ఎంపీటీసీ పాండు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి నివారణకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అందుకు మంత్రి సహకారంతో మునిపల్లి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రుద్ర కృష్ణ, మాట్లాడుతూరీ కుమ్మరి గడ్డకు క్షాలనీకి చాలా నీటి ఎద్దడి ఉండేది బోర్ మోటర్ వేయించడంతో కాలనీవాసులు అంత వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పరమేశ్వర్ బాలకృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కమ్మరి నర్సింలు, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్, జ్ఞావిద్ నాయకులు సంగమేశ్వర్, రాములు అఖిల్, గురుదాస్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోరింటాకు సంబరాలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఆషాడ మాసం పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాఠశాల ఆవరణలో గోరింటాకు సంబరాలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహసిల్దార్ సుజాత హాజరయ్యారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆచారాలకు అద్దం పడేలా విద్యార్థుల సంబరాలతో ఆషాడ మాసానికి స్వాగతం పలుకుతూ చేతులకు గోరింటాకు వేయించుకుంటూ సంప్రదాయ వేషధారణలో పాఠశాలలో అహ్లాదకర వాతావరణాన్ని సృష్టించారు. పండుగలు విద్యార్థుల ఐక్యతను సాంస్కృతి పట్ల ప్రేమను పెంచుతాయని పుస్తకాలే కాదు జీవితాన్ని నేర్పే అనుభవాలు ఇలాంటి సంబరాలలు దోహదపడుతాయన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సహాయక చర్యలు పరిశీలించిన కలెక్టర్ పి. ప్రావీణ్య

## - క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.
## - ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే హుటాహుటిన చేరుకున్న జిల్లా కలెక్టర్.
## - ఉదయం నుంచే  సంఘటన స్థలంలో సహాయక చర్యలపై మానిటరింగ్ చేస్తున్న కలెక్టర్.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....పటాన్ చేరు మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీలో సోమవారం జరిగిన భారీ అగ్ని ప్రమాద స్థలాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య  సంఘటన ను స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు చేపట్టిన సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. గాయపడిన కార్మికులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశించారుతక్షణ సహాయం కోసం  కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలు అవసరమైన సమాచార కోసం 08455-





276155 నెంబర్‌కు సంప్రదించవచ్చని కలెక్టర్  తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వంతరఫున ఆర్థిక సాయంఅందించేందుకు చర్యలుతీసుకుంటామన్నారు. ప్రమాదానికి గల కారణాలపై పరిశ్రమల శాఖ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా



పరిశీలన చేపట్టి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, కార్మిక శాఖ, పోలీస్ శాఖ, వైద్యశాఖ, రెవెన్యూ , వివిధ సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# నిర్లక్షం వల్లనే ప్రమాదాలు:చుక్క రాములు

పటాన్ చెరు మేజర్ న్యూస్....కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్‌స్పెక్టర్స్ పర్యవేక్షణ లేని నిర్లక్షం వల్లనే పరిశ్రమల్లో  తరచూ ప్రమాదాలు జరుగ్నుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. చికాచి అగ్ని ప్రయాదం జరిగిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. క్షతగాత్రులను ఓదార్చారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వడంతో పాటు గాయాలపాల్కెన వారికి తగిన ఎక్స్‌గ్రేషియా, మెరుగైన వైద్యం అందించాలన్నారు. పరిశ్రమల యజమానుల లాభాపేక్షతోనే రియాక్టర్లు పేలుతున్నాయన్నారు. అన్‌స్కిల్డ్ వం- ్కర్లతో రియాక్టర్ల వద్ద పని చేయించడం సరైంది కాదన్నారు. ప్రమాదాలపై సమగ్ర్నమైన న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శిథిలాల కింద చిక్కిన వాళ్లను కాపాడేందుకు సహాయ చర్యల్ని వేగ్నవంతం చేయాలన్నారు. చుక్క రాములు వెంట సీఐటీయూ జిల్లా నాయకులు కె.రాజయ్య, అతిమేల మాణిక్, రాజు ఉన్నారు.



# కోటి నష్టపరిహారమివ్వాలి
# : ఎస్.వీరయ్య, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు

పటాన్ చెరు మేజర్ న్యూస్.....చిగాచి పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో మ- రణించిన వారి కుటంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాద సంఘటనా స్థలాన్ని ఆయన సందర్శించి ప్రమాద వివరాల్ని తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కంపెనీలో 110 మంది పని చేస్తుంగా ఇంకా 40 మంది ఆచూకి తెల్వట్లేదన్నారు. శిథిలాల కింద ఎందరున్నారో తెల్వదన్నారు. కార్మికుల బంధువుల రోధనలు మిన్నంటుతున్నా కంపెనీ వాళ్లు ఆచూకి తెల్వని వారి వివరాలు చెప్పడంలేదన్నారు. కార్మిక, వైద్య,ఆరోగ్న్య శాఖ మంత్రులు పర్యటించి వెళ్లడం తప్ప కార్మికులకు భరోసా ఇవ్వలేకపోయారన్నారు. ప్రభుత్వం నుండి ఏం సహాయం చేస్తారో ప్రకటించలేదన్నారు. నష్టం కల్గించిన యాజమాన్యంపై ఏలంటి చర్యలు తీసుకుంటారో కూడా చెప్పలేదన్నారు. మృతుల కుటుంబాలకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) డిమాండ్



చేస్తుందన్నారు. కాలం చెల్లిన రియాక్టర్, అన్‌స్కిల్డ్ వర్కర్లతో పని చేయించడం వల్లనే పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగ్నుతున్నాయన్నారు. సంఘటనపై సమగ్ర్న విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# ఏడుపాయల మాజీ డైరెక్టర్
## కిష్టయ్య మృతి బాధాకరం
### - బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు
### - మెదక్ మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి

పాపన్నపేట, మేజర్ న్యూస్: మండల పరిధి లోని పాత లింగయిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్త కిష్టయ్య మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు  పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి లు తీవ్ర  సంతాపం వ్యక్తం చేశారు.  కిష్టయ్య గుండెపోటుతో మృతిచెందారని తెలిసి  వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కృష్ణయ్య మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటనీ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# పర్యవేక్షణా లోపం... మిషన్ భగీరథ నీళ్లు వృధా



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఐడిఏ కాలనీలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ తాగునీరు వృధాగా పోతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఎండబ్ల్యూ అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం కారణంగా భాగీరథ నీళ్లు కాస్త వృధాగా రోడ్డుపై పారుతున్నాయని వాపోతున్నారు. సిసి రోడ్డు కింద మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసమై పెద్ద ఎత్తున మంచినీళ్లు వృధాగా పోతున్న పట్టించుకునే వారే లేరని విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భాగీరథ నీళ్ల వృధా కాకుండా మరమ్మత్తులు చర్యలను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# చేవెళ్ల పార్లమెంట్‌కి కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్
## తోపాజి అనంత కిషన్‌కి బాధ్యతలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. సంగారెడ్డి జిల్లాకు చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్‌ను చెవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆదివారం నియమించారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో మరో ఇద్దరు ప్రధాన కార్యదర్శులు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, ఈడ్పుగంటి సుబ్బారావులకు కూడా ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి వీరు కృషి చేయాల్సిందిగా పీసీసీ నేతలు ఆదేశించారు.

కొత్తగా నియమితులైన తోపాజి అనంత కిషన్ ఇప్పటికే సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలపై చొరవగా స్పందించే నేతగా గుర్తింపు పొందారు. తాజా బాధ్యతలతో ఆయన మరింత విస్తృతంగా పార్టీకి సేవలు అందించనున్నారు.

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల ఉత్సాహం పెంచేందుకు, పార్టీ ఓటు బ్యాంకును బలోపేతం చేయడంలో అనంత కిషన్ కీలకపాత్ర పోషించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# గ్రామాల అభివృద్ధిలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**●గ్రామాల్లో పారిశుద్ధ్యలోపం పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ●ప్రభుత్వం వెంటనే చెత్త ట్రాక్టర్లను పునరుద్ధరించాలి**
**●గ్రామ పంచాయతీ కార్యదర్శి కి మేమో ఇవ్వడం సిగ్గుచేటు ● బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
**●కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయం ముట్టడి : కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే సునీత రెడ్డి**

కౌడిపల్లి మేజర్ న్యూస్: గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో
కెసిఆర్ పాలనలో గ్రామలు స్వరాజ్యం సాధించే దిశగా గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసి గ్రామాలు అభివృద్ధి చేస్తే గ్రామాలన్నీ వెలుగులతో నిండిపోయాయని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలన్నీ చీకటిమయమయ్యాయని, గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని
నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సార రామా గౌడ్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన చెత్త ట్రాక్టర్లను



పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవరం నాడు మండల కేంద్రములో భారీ ర్యాలీ, నిరసన చేసి ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ కనీసం పంచాయతీ ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని స్థితిలో ప్రభుత్వం నడుస్తుందని
గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ హయాంలో వెలుగులతో నిండిన గ్రామాలు నేడు చీకటి తో అలుముకున్నాయని మండిపడ్డారు. గాంధీజీ కలలుగన్న గాంధీ స్వరాజ్యం సాధించే దిశగా గ్రామాల అభివృద్ధి కోసం పల్లె ప్రగతి పేరున కోట్ల నిధులు విడుదల చేసి గ్రామాల పరిశుభ్రత పచ్చదనం కోసం చెత్త సేకరణకు ట్రాక్టర్లను, నీటి కోసం ట్యాంకర్లను, ఆహ్లాదం కోసం హరితహారం, పచ్చదనం కోసం ప్రకృతి వనం గత ప్రభుత్వం ట్రాక్టర్లను పంచాయతీలకు అందిస్తే నేడు దాంట్లో డీజిల్ పోయలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడితే దాన్నీ అర్థం చేసుకోకుండా వక్రీకరించి పాలన అనుభవం లేకుండా కాంగ్రెస్ నాయకులు ఇష్టారితిగా మాట్లాడడం విడ్డూరమన్నారు. గ్రామంలో చెత్త పేరుకుపోయిందని గ్రామస్తులు మాజీ మంత్రికి కి విన్నవిస్తే అది జీర్ణించుకోలేక పంచాయతీ కార్యదర్శి కి మెమో ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. మెమో ఇవ్వాల్సింది పంచాయతీ కార్యదర్శి కాదని నిధులు ఇవ్వకుండా చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి మేమో ఇవ్వాలన్నారు. పంచాయతీలను



నడపలేక కార్యదర్శులు, ఇన్చార్జీలు అప్పుల పాలయ్యారని నేడు దిక్కు తోచని స్థితిలో వారున్నారని అన్నారు. పంచాయతీ కార్మికులకు వేతనాలు లేక వేలవేల బోతున్నారని సిబ్బంది సంతోషంగా ఉంటే పాలన బాగున్నట్టే అని అన్నారు . నాడు కెసిఆర్ నిరుపేదలు దర్జాగా ఉండాలని ఉద్దేశంతో విలాసవంతమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కుబడిగా అగ్గిపెట్టెలా ఉండే ఇండ్లను నిర్మిస్తుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. వెంటనే గ్రామాలలో ట్రాక్టర్లను పునరుద్ధరించి చిత్త సేకరణ చేపట్టాలని, పేరుకుపోయిన మురికి కాలువలు చెత్తాచెదారం తొలగించాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. పెంచిన పింఛన్ తులం బంగారం గృహ జ్యోతి పూర్తిస్థాయిలో రుణమాఫీ



మహిళలకు స్కూటీ ఇలా ఎన్నో పథకాలకు ఎగనామం పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి ,అమర్ సింగ్ రాథోడ్, సారా కిషోర్ గౌడ్ ,మాజీ ఎంపీపీ రాజు నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్ కుమార్ ,మాజీ సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి, బండ సాయ గౌడ్, ఎల్లం, సంజీవ్, సత్తయ్య , మనోహర్ రెడ్డి ,కాంతారావు, పురుషోత్తం, శ్యాంసుందర్రావు, సుధాకర్ , దూద్యా నాయక్ , నర్సింలు, యువ నాయకులు పోల నవీన్ కుమార్ ,గొల్ల రవి ,మంగలపర్తి సందీప్, బెస్త అనిల్ కుమార్, నాయకులు సంజీవ్, మాణిక్య రెడ్డి, శంకర్, శేఖర్, మధు గౌడ్, సత్యనారాయణ రెడ్డి , గౌ రెడ్డి సంతోష్ గౌడ్, మర్రి శ్రీను సోషల్ మీడియా కోఆర్డినేటర్ సార ప్రతాప్ గౌడ్ , రవి సాగర్, శంకర్ నాయక్, వెంకన్న, నాయకులు కుత్బుద్దీన్, యదుల్, పోచా గౌడ్, రాయగిరి గౌడ్, మాధవరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తుంటాయి

## మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

**: కమిషనర్ తిరుపతికి ఘనంగా సన్మానం**



అందోల్ మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో చేసిన సేవలే అధికారులకు గుర్తింపు తెస్తాయని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చిట్టి బాబు మున్సిపల్ కమిషనర్ తిరుపతికి ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని సోమవారం జోగిపేట పట్టణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనర్ తిరుపతి జోగిపేట పట్టణంలో మంచి సేవలు చేశారని, విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తుంటాయని ఆయన కొనియాడారు. పట్టణంలో ఏ సమస్య ఉన్న కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తే తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించే వారని ఆయన అన్నారు. పట్టణంలోని పలు వార్డులల్లోని పురవీధుల గుండా తిరుగుతూ పరిశుభ్రత పై శ్రద్ధ వహించే వారిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు మల్లయ్య, డేవిడ్, చిట్టిబాబు, రేఖ ప్రవీణ్, శంకర్, నాగరాజు, రంగసురేష్, చందర్, దుర్గేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తూప్రాన్ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని అకస్మాదికంగా తనిఖీ

**- జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ ఉత్తమమైన మౌలిక వసతులకు**
**: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



తూప్రాన్ : మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు మెనూ, స్టోర్ రూమ్ నిత్యవసర వస్తువులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్, యూనిఫాం కూడా అందించారు, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను హాస్టల్కు పంపించి గుణాత్మక విద్య అభ్యసించే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెనూతోపాటు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఇక్కడ పిల్లలందరూ కూడా మంచిగా విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. హాస్టల్లో కొన్ని ఫ్యాన్లు కావాలని, లైటింగ్ సమస్యను నివృత్తి చేయాలని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని వార్డెన్ ఆదేశించారు.
అన్ని రకాల మౌలిక వసతులతో సంక్షేమ హాస్టల్ నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది నవీన్, సంబంధిత వార్డెన్ శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల పరిధిలోని మహమ్మద్ నగర్ కొత్త గేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న 32/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు . ఈ సందర్భంగా మహమ్మద్ గ్రామ మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి గ్రామస్తులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతన సబ్ స్టేషన్ తో పరిసర గ్రామాలకు రైతులకు ఎంతగానో ఉ పయోగకరంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వ బీఆర్ఎస్ హయంలోనే కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేయించడం జరిగిందన్నారు. కొత్త సబ్ స్టేషన్ తో లో వోల్టేజి సమస్యలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ , నాయకులు అమర్ సింగ్ , నవీన్ కుమార్ గుప్తా ,ప్రవీణ్ కుమార్ కిషోర్ గౌడ్, మనోహర్ రెడ్డి,రవి, పోల నవీన్ కుమార్, మంగళపర్తి సందీప్ కుమార్, బురిగారి వెంకన్న, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ

**భూమి పూజలో కాంగ్రెస్ నాయకులు**

సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కొలిమి బిక్షపతితో కలిసి పాల్గొన్నారు జిల్లా రాష్ట్ర నాయకులు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాస అంజయ్య,జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మితో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రభుత్వమని సొంత ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకో లేని పేదవారికి ఐదు లక్షల రూపాయల నగదు ప్రోత్సాహకంగా అందిస్తుందని అందులో భాగంగానే



ఈ భూమి పూజా కార్యక్రమంలో లబ్దిదారులతో కలిసి పాల్గొన్నామని వారి కళ్ళలో ఆనందానికి అవధులు లేవని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవారి సొంత ఇంటి కల నెరవేరే విధంగా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.